# GOVERNMENT OF ANDHRA PRADESH

SOCIETY FOR ELIMINATION OF RURAL POVERTY

**(Dept. of Rural Development)**

(Regd.No.1311 of 2000 CC No.67/2014)

NTR - Administrative Block, PNBS, Vijayawada - 520001

**Karuna Vakati, IAS.,** Ph: 0866 - 2410018
**Chief Executive Officer**

No.: SERP/302/2025-SPA-SS-SERP Dated: 15.04.2025

విషయము: సెర్ప్ - యన్. టి. ఆర్. భరోసా పింఛను పథకము – పింఛన్ల పంపిణీ పై కార్యాచరణ విధానం – మార్గదర్శకాలు జారీ చేయుట గురించి.

సూచిక : 1. Memo No.2474995/RD.I/A1/2024 Dated:26/06/2024
2. Memo No. 2474995/RD.I/A1/2024-2 Dated: 13.09.2024
3. No.2629295/NTRBPS/SERP/2024 Dated: 21.11.2024

****

1. పై సూచిక 1,2 లో ప్రభుత్వము పింఛన్ల పంపిణీ పై మార్గ దర్శకాలు విడుదల చేయటం జరిగినది. దీనిలో భాగముగా గ్రామ/వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా ప్రతి నెలా మొదటి రోజున పింఛన్లు పింఛనుదారుల ఇంటి వద్దనే పంపిణీ చేయటం జరుగుతుంది.
2. మొదటి రోజు పంపిణీ కాగా మిగిలిన పింఛన్లు రెండవ రోజు మరలా పింఛనుదారుల ఇంటి వద్దే పంపిణీ చేయటం జరుగుతుంది. ఒకవేళ ఒకటో వ తేదీ ప్రభుత్వ సెలవు రోజు అయినచో ముందు పని రోజు పింఛన్ల పంపిణీ చేయటం జరుతుంది. ఒకవేళ 2 వ తేదీ సెలవు రోజు అయినచో ఆ మరుసటి పని రోజు పింఛను పంపిణీ చేయటం జరుగుతుంది.
3. పై సూచిక 3 లో పింఛనుదారులు ఎవరైనా ఒక నెల పింఛను తీసుకోని యెడల వారికి తదుపరి నెలలో 2 నెలల పింఛను నగదు విడుదల చేయటం జరుగుతుంది. అదే విధంగా 2 వ నెలలో కూడా తీసుకోని సందర్భంలో 3 వ నెలలో రెండు నెలల పింఛను నగదు 3 వ నెల పింఛను నగదు తోపాటు కలిపి విడుదల చేయటం జరుగుతుంది.
4. గ్రామ / వార్డు సచివాలయ సిబ్బంది పింఛన్ల పంపిణీ కొరకు పింఛనుదారుని ఇంటిని సందర్శించినప్పుడు కొందరు పింఛనుదారులు అందుబాటులో లేకపోవటం గమనించడం జరిగింది. ఇంటి వద్ద అందుబాటులో లేని పింఛనుదారుని సౌకర్యార్థం పింఛను పంపిణీకు క్రింది మార్గదర్శకాలు జారీ చేయటమైనది .

ఏ. పింఛన్లను ప్రతినెలా ఒకటవ తేదీన ఉదయము 6.30 గం. నుంచి పింఛనుదారుని ఇంటివద్దే పంపిణీ చేయబడును. 1వ రోజు సాయంత్రం వరకు పింఛన్ల పంపిణీ కాగా మిగిలిన పింఛనుదారులలో, రెండవ నెల మరియు మూడవ నెల పింఛను తీసుకోని పింఛనుదారులకు SERP ద్వారా పింఛన్ల పంపిణీ పై వారి చరవాణికి సంక్షిప్త సమాచారం పంపించడం జరుగును.

**బి.** ఇంటి వద్ద అందుబాటులో లేని పింఛనుదారుని సౌకార్యార్థం, పంచాయితీ సెక్రటరీ / వెల్ఫేర్ & ఎడ్యుకేషన్ అసిస్టెంట్ గ్రామ సచివాలయంలోను, వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రెటరీ / వార్డు వెల్ఫేర్ మరియు డెవలప్మెంట్ సెక్రెటరీ పట్టణ సచివాలయంలోను పింఛన్లను రెండవ రోజు మధ్యాహ్నం రెండు (2) గంటల నుంచి సాయంత్రం ఐదు (5)గంటల వరకు వారి సచివాలయంలో అందుబాటులో ఉండి పింఛన్ల పంపిణీ చేయవలెను.

**సి.** పింఛనుదారులు ఎవరైనా రెండవ రోజు మధ్యాహ్నం రెండు (2) గంటల నుంచి సాయంత్రం ఐదు (5)గంటల వరకు వారి గ్రామ / వార్డు సచివాలయంను సందర్శించి పైన తెలిపిన అధికారులను సంప్రదించి వారి పింఛన్లను పొందవచ్చు.

**డి.** పింఛనుదారులు లేదా వారి కుటుంబ సభ్యుల యొక్క సరి అయిన చరవాణి నెంబరును పింఛను పంపిణీ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలి.

5. అందరు గ్రామ / వార్డు సచివాలయం వారు పైన తెలిపిన పింఛను పంపిణీ మార్పును గమనించి పింఛను పంపిణీ చేయవలసిందిగా ఆదేశించడమైనది.

6. డి. ఆర్. డి. ఏ పథక సంచాలకులు / మండలాభివృద్ధి అధికారి/ మున్సిపల్ అధికారి వారు పైన ఇచ్చిన సూచనలు అమలు పరచుటకు తగు చర్యలు తీసుకోవాలని కోరడమైనది.

KARUNA VAKATI I A S
ముఖ్య కార్య నిర్వాహణ అధికారి

టు ,
అందరు జిల్లా కలెక్టర్ లకు ,

అందరు డి. ఆర్. డి. ఏ పథక సంచాలకులకు ,
అందరు మండలాభివృద్ధి అధికారి/ మున్సిపల్ అధికారులకు ,
అందరు పంచాయితీ సెక్రటరీ / వెల్ఫేర్ & ఎడ్యుకేషన్ అసిస్టెంట్లకు,
అందరు వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రెటరీ / వార్డు వెల్ఫేర్ మరియు డెవలప్మెంట్ సెక్రెటరీ లకు .

Digitally signed by
KARUNA VAKATI
Date: 17-04-2025
21:02:23